# నిలువెత్తు విగ్రహాలు ఏం చేస్తాయ్?

ఒక వ్యక్తి కడుపేదరికంలో  జన్మించి ఆ తదుపరి రాజకీయ మార్గంలో పయనించి కోట్లాది రూపాయలను సంపాదించి, తన నిలువెత్తు విగ్రహాలను ఆ దేశంలోని చాలా ప్రాంతాలలో నెలకొల్పారు. అతగాడి పేరు కన్పించని ప్రాంతమంటూ ఆదేశంలో లేకుండా ఏశాడు. ఓరోజున మృత్యు దేవత అతనిని వరించినది. అతని మరణం తదుపరి అతని వారసులు అతనిని క్రమేపి మరచిపోయారు. కాని అతగాడి ఆత్మ ఆ ప్రాంతానికి బహుదూరంగా కడు హీనస్థితిలో జన్మించాడు.

మనిషి మరణం తదుపరి కనుమరుగయ్యేక అతని విగ్రహాలు ఎందుకు పనికి వస్తాయి. గాంధీ మహాత్ముడు, ఆయన లాంటి వారు మాత్రం మరణం తదుపరి ప్రజల హృదయాలలో జీవిస్తారు.

తనూ వారిలా జీవించేయాలని కలలు కని నిలువెత్తు విగ్రహాలను ఏర్పాటు చేసుకొన్న ఇలాంటి దౌర్భాగ్యులు సద్దాంహుస్సేన్ లాంటి వారిని చూచి జీవితపు విలువలు తెలుసుకొంటే మంచిది. వారివారి సమాధులను బంగారాలతో నింపుకొన్న పిరమిడ్‌లలోని మమ్మీ రూపాల రారాజులు చివరికి పొందినది 'శూన్యం' గతకాలంలో పాలించిన రాజులు, రారాజులెవ్వరూ మరణం తదుపరి తిరిగి కన్పించలేదు. ఏ జన్మ జీవితం ఆ జన్మదే. సద్వినియోగం చేసుకొంటే ఉత్తమ మరు జన్మలేకుంటే నీచ జన్మ. నీచ జన్మ ఆ తదుపరి జన్మగా ప్రాప్తించునన్న ఆలోచనలు లేని కొంత మంది అవినీతి, అధర్మ మార్గం ద్వారా కోట్లాది రూపాయలకు ఓ చేత్తో సంపాదించేస్తూ మరో చేత్తో ప్రజల సేవకుడిని అని అంటూ అనేక మీడియాలలో తరచూ మనకు కొంత మంది రాజకీయనాయకులు కన్పిస్తుంటారు. బహుశా ఇది నేటి కొంతమంది రాజకీయ నీతి అని ఆఫ్రికా దేశాలలోని ప్రజలు భావిస్తుంటారు. ఈ వాస్తవ కథ ఆఫ్రికా దేశాలకు సంబంధించినది సుమా!